ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 08.06.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సింగరేణి ఉద్యోగులకు ఇన్‌కమ్ టాక్స్ మినహాయింపు ఇస్తామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

2. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం సంక్షేమ రాజ్యం నిర్మించే దిశగా కృతనిశ్చయంతో పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

3. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములను కొల్లగొట్టిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

4. అఫ్ఘనిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్టు మ్యాచ్‌లో భారతజట్టు 300 పరుగుల భారీ గెలుపుతో సరికొత్త చరిత్ర సృష్టించింది.

**కిషన్‌రెడ్డి**

నవ భారత నిర్మాణంలో బొగ్గు రంగం ముఖ్య పాత్ర పోషిస్తోందని , ప్రతి వారం దీనిపై ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పర్యవేక్షిస్తున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈరోజు హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... గత కాంగ్రెస్ హయాంలో పెద్ద ఎత్తున బొగ్గు కుంభకోణం జరిగిందని, అయితే ఎన్డీయే వచ్చాక తెచ్చిన సంస్కరణల వల్ల ప్రస్తుతం 189 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయన్నారు. ఇతర దేశాల నుండి దిగుమతులు తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని, అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్‌పై ఈనెల 11న ప్రైవేట్ కంపెనీలతో చర్చిస్తామని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సింగరేణిలో యాత్ర చేశానని. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. సింగరేణి ఉద్యోగుల ఇన్ కమ్ టాక్స్ మినహాయింపు చేస్తాన ని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు.

DESK

**భట్టి విక్రమార్క**

ప్రజా ప్రభుత్వం తెలంగాణలో సంక్షేమ రాజ్యం నిర్మించే దిశగా కృత నిశ్చయంతో పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. లోయర్ ట్యాంక్ బండ వద్ద 110 కోట్ల రూపాయల అంచనాలతో నిర్మించనున్న బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ , నింబోలి అడ్డా వద్ద 25 కోట్ల రూపాయల అంచనాలతో నిర్మించనున్న ఎస్సీ హాస్టల్ కు సంబంధించి స్థల పరిశీలన అనంతరం ఆయన

మాట్లాడారు. ఇప్పటికే ఈ రెండు భవనాలకు సంబంధించి ఆర్థిక , పాలనపారమైన అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ భవనాలు వేలాది మంది విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడే ఆధునిక దేవాలయాలని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ , యువకుల కోచింగ్ కష్టాలను శాశ్వతంగా దూరం చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ బలమైన సంకల్పమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

పిటిసి, హైదరాబాద్

**పొంగులేటి**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములను కొల్లగొట్టిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. హైదరాబాద్‌లో హౌసింగ్ బోర్డు ల్యాండ్ అక్విజిషన్ ఆఫీసర్‌గా పనిచేసిన రాము నాయక్ , హైకోర్టు గేట్ల మధ్య ఉన్న కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని సుబియా సుల్తానా అనే మహిళ పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు తేలడంతో ఆయనను సస్పెండ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రిజిస్ట్రేషన్ చేసిన నాటి సబ్ రిజిస్ట్రార్ పైనా, సదరు భూమిని 2025లో మరొకరికి విక్రయించడం పైనా ప్రభుత్వ విచారణకు ఆదేశించినట్లు మంత్రి స్పష్టం చేశారు.

డెస్క్

**GAGANA VIHARAM-AIR:**

ఆకాశవాణి 90 సంవత్సరాల ప్రజాసేవా ప్రసారోత్సవాల ముగింపు వేడుకలు ఈరోజు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. ఈ

కార్యక్రమంలో ఆకాశవాణి తెలంగాణ క్లస్టర్ హెడ్. బి. హరిసింగ్ , న్యూస్ హెడ్ ఎం.ఎస్. మహేష్, ఏడిపి రాం గోపాల్, సేల్స్ యూనిట్ హెడ్ ప్రసన్న, పలువురు ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ క్లస్టర్ హెడ్. బి. హరిసింగ్ మాట్లాడుతూ... సమాజ హితం కోసం , అభివృధి కోసం గత 90 సంవత్సరాలుగా ఆకాశవాణి కృషి చేస్తుందని, ఈ 90 సంవత్సరాల వేడుకలు ఘనంగా జరుపుకున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమాలను చాలా అద్భుతంగా నిర్వహించి, పాల్గొన్న సిబ్బందిని అభినందించారు. శత వసంతాల వైపు రెట్టింపు స్ఫూర్తితో , అంకితభావంతో పనిచేయాలని సిబ్బందిని కోరారు.

న్యూస్ హెడ్ ఎం.ఎస్. మహేష్ మాట్లాడుతూ... 90 ఏళ్లుగా ప్రజా సేవలో పునరంకితమై తన ప్రస్థానాన్ని కొనసాగిస్తుందని వెల్లడించారు.

ఏడిపి రాం గోపాల్ మాట్లాడుతూ... ప్రతిష్టాత్మకమైన సంస్థలో పనిచేయడం చాలా గర్వంగా భావిస్తున్నాన ని, వైవిధ్యమైన కార్యక్రమాలలో భాగంగా ఉండడం తన అదృష్టమని తెలిపారు.

సేల్స్ యూనిట్ హెడ్ ప్రసన్న మాట్లాడుతూ... గత 90 సంవత్సరాలుగా దేశ ప్రజలను విద్యా , విజ్ఞానం, వినోదం ఎంతో బాధ్యత గా అందిస్తోందని, ఇకమీదట కూడా మారుతున్న తరంతో పాటుగా కొత్తరూపన్ని దాల్చుతూ నిత్య నూతనంగా కార్యక్రమాలను అందించబోతుందని పేర్కొన్నారు.

-బికె, డెస్క్

**సీతక్క**

ఈనెల 15న నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య , పౌష్టికాహారం అందించాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి ఆమె నిర్వహించిన సెల్ కాన్ఫరెన్స్‌లో ములుగు జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్లు పాల్గొన్నారు. భద్రత , ఆరోగ్యంపై రాజీ పడకుండా పాఠశాలలు , వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పించాలన్నారు. ముఖ్యంగా వర్షాకాలం దృష్ట్యా విద్యా సంస్థల భవనాలు, మరుగుదొడ్లు, తాగునీటి ట్యాంకులను శుభ్రపరచాలని , దోమల నివారణకు పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు.

డెస్క్

**ఫెర్టిలైజర్ యాప్**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ యాప్ దేశ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత , సమర్థత, జవాబుదారీ తనాన్ని పెంపొందించడంలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రైతులకు అవసరమైన సమయంలో , అవసరమైన ప్రాంతంలో ఎరువులు అందుబాటులో ఉండేలా సాంకేతికతను వినియోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం, ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. తెలంగాణలో విజయవంతంగా అమలవుతున్న రాష్ట్ర ఫెర్టిలైజర్ యాప్ పనితీరును పరిశీలించిన అనంతరం , పొరుగు రాష్ట్రాలు కూడా ఇదే తరహాలో ప్రత్యేక యాప్‌లను రూపొందించే దిశగా చర్యలు చేపడుతున్నాయని తెలిపారు.

డెస్క్

**విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ప్రమాదం**

ఆంధ్రప్రదేశ్, విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన  అగ్ని ప్రమాదంలో  8 మంది కార్మికులు మృతి చెందగా, పలువురు  గాయపడ్డారు. స్టీల్‌ప్లాంట్‌లోని  SMS-2, STC-3 హీట్ ఎస్‌జీలో పెద్ద మొత్తంలో ఉక్కు ద్రవం లీక్ అయింది. ఉక్కు ద్రవాన్ని లిఫ్ట్ చేస్తుండగా ఈ ఘటన జరిగింది. భయంతో ఒక్కసారిగా కార్మికులు     , ఉద్యోగులు పరుగులు తీశారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

DESK

**నల్గొండ కలెక్టర్**

మిర్యాలగూడ మున్సిపాలిటీలో పైలెట్ పద్ధతిలో చేపట్టిన "నక్ష సర్వే"ను జూలై చివరి నాటికి పూర్తి చేస్తామని నల్గొండ  జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు తెలిపారు.          ఈరోజు జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన సర్వే పురోగతిని వివరించారు. ఈ సర్వే కోసం 32 వార్డుల్లో 25 వేల ఆస్తులను గుర్తించగా , ఇప్పటి వరకు 37 శాతం సర్వే పూర్తయింది. ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు లైసెన్స్డ సర్వేయర్లతో కలిపి మొత్తం 14 బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.

పిటిసి, నల్గొండ

**లోక్ అదాలత్**

రాజీమార్గమే రాజమార్గమని మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత అన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో

ఆమె మాట్లాడుతూ...   ఈనెల 20వ తేదీన జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం జిల్లాలో 9 ప్రత్యేక బెంచీలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. లోక్ అదాలత్‌ల ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కారమై ప్రజలకు సత్వర న్యాయం అందుతుందని పేర్కొన్నారు..

Byte: ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత

పిటిసి, మహబూబ్ నగర్

**క్రికెట్**

అఫ్ఘనిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్టు మ్యాచ్‌లో భారత్ 300 పరుగుల భారీ తేడాతో గెలిచి సరికొత్త చరిత్ర సృష్టించింది. టెస్టు క్రికెట్ చరిత్రలో భారత్‌కు ఇదే అత్యంత భారీ విజయం. తొలి ఇన్నింగ్స్   లో భారత్ 8 వికెట్ల నష్టానికి 564 పరుగులు చేయగా, అఫ్గన్ జట్టు రెండు ఇన్నింగ్స్  ల్లోనూ భారత బౌలింగ్ ధాటికి నిలవలేక వరుసగా 152, 112 పరుగులకే కుప్పకూలింది.

ఎన్.ఎస్.డి

**నిజామాబాద్ కలెక్టర్**

ప్రజావాణి కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 146 ఫిర్యాదులు అందాయని వివరించారు.

PTC - నిజామాబాద్

**తుమ్మల**

భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను అత్యుత్తమ నాణ్యతతో అమలు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం జిల్లా , వి.వి.పాలెం గ్రామంలో కోటి రూపాయలు సుడా నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు , డ్రైనేజీ అభివృద్ధి పనులకు మంత్రి ఈరోజు శంకుస్థాపన చేశారు.

పిటిసి, ఖమ్మం

**ఎల్ పి జి ధరలపై నిరసన**

ఎన్.డి.ఏ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వ విధానాల వల్ల పెరుగుతున్న ఎల్.పి.జి ధరలపై కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. జిల్లా కేంద్రం లోని తెలంగాణ చౌక్ లో పెంచిన ఎల్పీజి ధరలను వెంటనే తగ్గించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు , చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసనలో పాల్గొన్నారు.

పిటిసి, కరీంనగర్

**అడ్లూరి లక్ష్మణ్**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాలు బడుగు వర్గాల విద్యార్థుల జ్ఞాన కేంద్రాలని, వారి భద్రత, నాణ్యమైన విద్య, పోషకాహారంలో రాజీ పడబోమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.

డెస్క్

**జనగామలో ఖరీఫ్ సాగు**

వానాకాలం ఖరీఫ్ సీజన్ ఆరంభం కావడంతో  జనగామ జిల్లాలో సాగు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని అంబికా సోని తెలిపారు.

పిటిసి, జనగామ